క్లుప్తంగా

మతతత్వ బీజేపీని ఓడించాలి

భూదాన్‌పోచంపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో సీపీఐ బలపరిచిన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోడల్ల నాగభూషణం, యాదయ్య, బీమగాని నర్సింహ, మిర్యాల కృష్ణమూర్తి, రాములు, సుర్కంటి సాయిరెడ్డి, యాదగిరి, కాంగ్రెస్‌నాయకులు తడక వెంకటేశం, పాక మల్లేశ్, భారత లవకుమార్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, కోట సురేందర్ పాల్గొన్నారు.

దేశంలో మోదీని గద్దె దింపాలి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చిన్న కందుకూరు, ధర్మారెడ్డి గూడెం, గౌరాయపల్లి గ్రామాల్లో చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ , మహిళ సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, సీపీఐ మండల కార్యదర్శి కళ్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, బంగారి, నర్సయ్య, శ్రీకాంత్, నమిలె రాంచందర్, నర్సింహులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాదిగలు బీఆర్ఎస్ అభ్యర్థికే ఓటేయాలి

యాదగిరిగుట్ట: ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా రిజర్వేషన్లు తొలగిస్తామంటున్న బీజేపీ పార్టీకి మాదిగల ఓటు అడిగే నైతిక హక్కు లేదని.. మాదిగలంతా బీఆర్ఎస్ అభ్యర్థికే ఓటేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరు వెంకటేష్ అన్నారు. పట్టణంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గ్యార నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మాదిగలకు పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ కేటాయించకుండా మాదిగలను అవమాన పరిచిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మీసాల ఉప్పలయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శంకర్, సీనియర్ నాయకులు పెరుమల్ల స్వామి, నియోజకవర్గ ఇంచార్జీ గ్యాదపాక మల్లేష్, పరుశరాములు, సుధాకర్, ఎర్ర విజయ్, ముదుగుల సీతారాం, సిలువేరు అశోక్, సిరుపంగ కృష్ణ, విజయ్, ప్రవీణ్ తదితరులున్నారు.

శ్రీ చైతన్య స్కూల్‌కు అనుమతులు లేవు : ఎంఈఓ

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్‌కు ఎలాంటి అనుమతులు లేవని మండల విద్యాధికారి వీపూరి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్ పేరుతో మండలంలో ప్రచారం , అడ్మిషన్లు జరుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఆ పాఠశాల యాజమాన్యం విద్యా శాఖ నుంచి గాని ప్రభుత్వం నుంచి గాని అనుమతులు పొందలేదన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

ఆలేరురూరల్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో సుస్థిర ప్రభుత్వం సమర్థ నాయకత్వం కోసం బీజేపీకి మద్దతు తెలపాలన్నారు. ఎన్నికల్లో బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపునూరి వీరేశం, ఐత వెంకటేష్, గంగేష్, జహంగీర్, కృష్ణ, స ముద్రాల సత్యం, అంజయ్య, మల్లేషం, ప్ర సాద్, జగదీష్, కాశీనాథ్, భాస్కర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించాలి

చౌటుప్పల్ : బీజేపీని గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, సీనియర్ నాయకుడు ముత్యాల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశం, వనం ధనుంజయ్య, భిక్షపతి, వెంకటేశం, శ్రీశైలం, శ్రీనివాస్‌చారి, భాస్కర్‌చారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం మద్దతు బూర నర్సయ్యగౌడ్‌కే

భువనగిరి : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కే బీసీ సంఘం మద్దతు ఉంటుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదిరాందేవ్ యాదవ్ తెలిపారు. గురువారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీసీ సంఘాల నాయకులు బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుర్వి శ్రీనివాస్, శంకర్, బాలకృష్ణ, మధు, సంతోష్‌కుమార్, వెంకటేష్, సాయి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

ఆత్మకూరు(ఎం): స్థానిక పోలీస్ స్టేషన్‌ను గురువారం రామన్నపేట సీఐ ఎస్. వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఆయనవెంట ఎస్ఐలు నాగరాజు, జానకిరాంరెడ్డి ఉన్నారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం

- రామన్నపేట మండలంలో 24నర్సరీల్లో పెంపకం
- అందుబాటులో 1.80 లక్షల మొక్కలు
- వర్షాలు పడగానే నాటేందుకు ఏర్పాట్లు



వెల్లంకి నర్సరీలో ఏపుగా పెరిగిన మొక్కలు

రామన్నపేట : పర్యావరణ పరిరక్షణ, పచ్చదనమే లక్ష్యంగా ప్రతి ఏటా నిర్వహించే హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. మండలంలో 24గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలలో నిమ్మ, జామ, వేప, చింత, మునగ, ఉసిరి, సీతాఫలంతో పాటు పలు రకాల పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలు పెంచారు. మొక్కల సంరక్షణకు గ్రీన్‌షెడ్‌లను సైతం ఏర్పాటు చేయడంతో ఆయా నర్సరీలలో 85శాతం మొక్కలు సంరక్షించారు. మండలంలో హరితహారం కార్యక్రమానికి మొత్తం 1.80లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయి.

మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు

మండలంలో మొత్తం 24గ్రామపంచాయతీలు ఉండగా ప్రతీ పంచాయతీకి కనిష్టంగా మూడువేల మొక్కలు నాటాలని నిర్ణయించారు. పెద్ద గ్రామపంచాయతీల్లో జనాభాను బట్టి ఐదు నుంచి ఎనిమిది వేల మొక్కలను నాటే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మండలంలో సుమారు 72వేల వేల మొక్కలు నాటి సంరక్షించాలని ఉపాధిహామీ పథకం అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వానాకాలం మొదలై సమృద్ధిగా వర్షాలు కురిశాక హరితహారం కార్యక్రమం ప్రారంభించనున్నారు. అప్పటి వరకు నర్సరీల్లో మొక్కలు మరింత ఏపుగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు గ్రామాల వారీగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించేందుకు ఉపాధి హామీ సిబ్బంది సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో గుంతలు తీసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

> **వర్షాలు పడగానే మొక్కలు నాటిస్తాం**
>
> 
>
> మండలంల 72వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నర్సరీల్లో 1.80లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. వాటి సంరక్షణకు అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం. జరిగింది. వర్షాలు పడిన వెంటనే మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభిస్తాం.
>
> – పి.వెంకన్న, ఏపీఓ, రామన్నపేట

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకిర్యాల, రాఘవాపురం, భట్టుగూడెం, జంపల్లి, ముగ్దుంపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చాన్నారు. కాంగ్రెస్‌ను ఆదరించి ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం పడమటిసోమారం, అన్నంపట్ల, కొండమడుగు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, పింగళ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు సత్తిరెడ్డి, నాయకులు అచ్చయ్యగౌడ్, బాలకృష్ణ, నరేందర్‌రెడ్డి, బస్వయ్య, రాము, అమరేందర్, వీరు నాయక్, సుభాష్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలో పలు వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అవైస్‌చిస్తీ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



మోటకొండూరు: కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మోటకొండూర్: స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ రమేష్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి, మధుగౌడ్, దేవేందర్, భవానీ, ప్రదీప్, వినోద్, జాన్‌రెడ్డి, సురేష్, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

గుండాల : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఎస్ఐ యాకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాంతియుతంగా, అందరూ కలిసి ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీసులు జహంగీర్, సైదులు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం ఓ ప్రైవేటు కళాశాల యాజమాన్యం సహకారంతో ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ పట్టణ కేంద్రంలో 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుర్వి నర్సింహ్మా, ఎంఎస్‌గౌడ్, బొంగు జంగయ్య, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, కాంశెట్టి భాస్కర్, వరగంటి మహేందర్, చెరుకు శివ, సుభాష్, సందీప్, నరేష్, శ్రీను, శివ, రమేష్, తోసేశ్వర్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



గుండాల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐలయ్య, పక్కన ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి

ఆత్మకూరు(ఎం): తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అభివృద్ధి చేయలేదని.. అప్పులపాలు చేశారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రధాని నరేంద్ర మోదీ దిగజారి రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే చామల కిరణ్ కుమార్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడు, అయోధ్య అక్షింతల పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతుందన్నారు. బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని, బీజేపీ దుకాణం బంద్ అయ్యే రోజు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ అధికార నాయకులు జనగాం ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, డీఎల్‌డీపీ మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మాపాపయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, ఉప్పల ముత్యాలు, రాములు పాల్గొన్నారు.

సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గుండాల : రాహుల్‌గాంధీని ప్రధానిని చేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి, ఆదాని, అంబానీలకే దోచి పెడుతున్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికలలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌తలోనే పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మాజీ ప్రజా ప్రతినిధులు టి.కృష్ణారెడ్డి, కోలుకొండ యాదగిరి, ఇమ్మడి దశరథ గుప్తా, ఎం.డి.షరీఫ్దీన్, అన్నెపర్తి యాదగిరి, చిందం ప్రకాష్, జనగామ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

మోటకొండూర్: నిరుపేదల సంక్షేమం, దేశాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మోదీని గద్దె దించి, త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీగా తనకు అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఝిల్లంల సంజీవరెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, పచ్చిమట్ల మదార్‌గౌడ్, సిరబోయిన మల్లేష్‌యాదవ్, వంగపల్లి మహేందర్, నెమ్మాని సుబ్రమణ్యం, బోయిని ఝాన్సి, అనంతుల నవీన్‌రెడ్డి, గంధమల్ల మధు, భూమండ్ల శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘చామల’ను గెలిపించాలని ప్రచారం



భువనగిరి రూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని వీరవెల్లి గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు వల్లందాస్ ఆదినారాయణ, సైరెడ్డి మోహన్‌రెడ్డి, సోకం రాజశేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ కల్పన శ్రీనివాస్ చారి, రేగు శ్రీశైలం, మాదాసు జార్జ్, రేగు అంజయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీపీ పూస బాలమణి, పీఏసీఎస్ చైర్మన్ ఎస్.భిక్షంరెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, గోదాసు శిరీష, ఎండీ రెహాన్, వనం హర్షిని, ఎండీ జమీరొద్దీన్, రామిని రమేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ మోకు మధు సూధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, చంద్రశేఖర్, ముద్దం శ్రీకాంత్ రెడ్డి,రాజి రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహ రెడ్డి , రావుల జంగయ్య, రావుల అనిల్, మల్లారెడ్డి, సాయిరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బాలెంల సైదులు, లో కురాకుల యాదగిరి, ముత్తమ్మ,సురేష్ కడారి రమేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తి, మొగిలిపాక, కేర్చిపెల్లి, పులిగిల్ల, సుంకిశాల గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, బోళ్ల శ్రీనివాస్ , గరిసె రవి, సత్తిరెడ్డి, సహదేవ, వెంకన్న , పల్లెర్ల సుధాకర్ , సాయి, ప్రవీణ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: చామల కిరణ్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నర్సింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గంధమల్ల గ్రామపరిధిలో ఇంద్రనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బొత్తరాములు, కిష్టయ్య, రాజారాంనాయక్, వెంకటేశం, పవన్‌రాజ్, ఎల్లేశ్, ప్రశాంత్, శేఖర్, కనకమ్మ, రమేశ్ పాల్గొన్నారు.

మోత్కూరు : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంతో పాటు ముశిపట్ల గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మండల నాయకులు తండ సత్తయ్య, కోమటి మత్స్యగిరి, అవిశెట్టి కిరణ్‌కుమార్, సైదులు, తాడూరి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు, మందనపల్లి, శారాజీపేట గ్రామాల్లో గురువారం టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్యవెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, దశరథ, వెంకటేష రాములు, రవి, శ్రీనివాస్, భిక్షపతి, దీప్తి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి



మోత్కూరు : ప్రచారం చేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్, నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్, ర్యాకల నర్సింహ, హైమద్, మహబూబ్, పండుగ కిరణ్, వరగంటి రాము, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎడ్ల మహేందర్‌రెడ్డి, గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, కమ్మంపాటి శ్రీనివాస్, కూనూరు ముత్తయ్య, పోతరాజు సాయి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌అభ్యర్థి క్యామ మల్లేష్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ,శ్రీరాముల అయోధ్య, పాశం విష్ణువర్ధన్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని మాధాపూర్‌లో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు నిఖిల్, దత్తాయపల్లి గ్రామంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరినాయక్, ఉపసర్పంచ్ సీతరాజు, గుండా ప్రభాకర్, బాలరాజుగౌడ్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం దంతూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలంగౌడ్, కంబాలపల్లి సత్తయ్య, కొసనం శేఖర్, సిద్దగోని లింగస్వామి, పాక నర్సింహ, జంగయ్య, భీమగాని నర్సింహ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, గజ్జి మల్లేషం, కె.యాకూబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, బుషిపాక గణేష్, యాదగిరి, లక్ష్మీర్సింహ రెడ్డి, శైలజ, ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని జాల, కొత్త జాల, రఘునాథపురం, రాజాపేట గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, ఎడ్ల బాలలక్ష్మి, ఠాకూర్ భగత్ సింగ్, తిరుమలేష్, గుంటి మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, వీరేషం, పున్‌రాజ్ సింగ్, బీకాం సింగ్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో ప్రజలకు ఉపయోగం లేదు



ప్రభాకర్‌రెడ్డికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్: బీఆర్ఎస్ పార్టీతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం చౌటుప్పల్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు సాగనంపారని గుర్తుచేశారు. ప్రజలంతా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, బోయ దేవేందర్, వెంకట్‌రెడ్డి, మొగుదాల రమేష్, సుర్కంటి నవీన్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్, సందగళ్ల సతీష్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుండు మల్లయ్య, పాలమాకుల నర్సింహ, మేడి నరేష్, తడక వెంకటేష్, పబ్బు మహేష్, కోడెం రాములు, యాదయ్య, నర్సింగ్, సప్పిడి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

‘సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలం’



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

భూదాన్‌పోచంపల్లి : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. గురువారం పట్టణకేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు రవీందర్, సుదర్శనం, రాములు, సయ్యద్ అమర్, మల్లేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఉపాధ్యాయులు కాంగ్రెస్‌కు సహకరించాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



రామన్నపేట : ప్రచార కరపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం పట్టణంలోని బహర్ పేటలో సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఎం అభ్యర్థిని పార్లమెంట్‌కు పంపాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వనం రాజు, చింతల శివ, దండు పద్మారావు, దండు గిరి, నాగమణి, భాగ్య, నాగటి మారన్న, మల్లేష్, నరసమ్మ, నరేష్, రఘు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి, బండసోమారం, ముస్త్యాలపల్లి, వీరవెల్లి గ్రామాల్లో గురువారం ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, ఎల్లంల వెంకటేష్, జిట్ట అంజిరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎండీ జహంగీర్‌ను గెలిపించాలి

వలిగొండ : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని చిత్తాపురం గ్రామంలో ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, ఏటెల్లి నర్సింహ, రాచమల్ల అంజయ్య, లింగమ్మ, రేణుక, భూపతి పద్మ, పావని పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని దోతిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేశ్, పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, రమణ, శ్రీధర్, రాజశేఖర్, సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆపార్టీ నాయకులు గురువారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కందుల హన్మంత్, మామిడి వెంకట్‌రెడ్డి, బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, పిట్టల శ్రీనివాస్,పాల్వంచ జగతయ్య, ఆంజనేయులు, బోళ్ల వెంకన్న, బావండ్లపల్లి సత్యం , మునుకుంట్ల లెనిన్, వెంకన్న, గంజి అశోక్ నకిరేకంటి సురేష్, వెంకట్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాదులను ఓడించాలి

మోత్కూరు : అవకాశవాదులను ఓడించి ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం మండలంలోని రాగిబావి గ్రామంలో ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పసునూరు చంద్రారెడ్డి, ఎన్నం వెంకట్‌రెడ్డి, పానుగుల్ల రమేష్, ప్రభాకర్, మెండు శేఖర్‌రెడ్డి, సోమరాజు, చంద్రయ్య, వెంకటమ్మ, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ

భువనగిరిటౌన్ : వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీని ఓడించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు సురుపంగ ప్రకాష్ పిలుపునిచ్చారు. గురువారం ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వికలాంగులపై దాడులు, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. సీపీఎం ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత పలువురు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్‌కు ఓటు వేయాలి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్‌కు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి డింపుల్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పలు కార్మికుల అడ్డాల వద్ద ఏఐటీయూసీ నాయకులు కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్,కాంగ్రెస్ పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగారం శంకర్, బురాన్, సమీర్, శివ, రామకృష్ణ, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరి గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపిల్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల యాదగిరి, సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, సీనియర్ అవంతి రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పొత్తశెట్టి వెంకటేశ్వర్లు, ఎండీ ఫసియోద్దీన్, చింతల శివ, చింతల భద్రి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

దారిని ఆక్రమించారని ధర్నా

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామ పరిధిలోని వ్యవసాయ బావులకు వెళ్లే దారిని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ పలువురు రైతులు గురువారం దారికి అడ్డంగా కూర్చుని ధర్నా చేశారు. కార్యక్రమంలో రైతులు బుచ్చయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీరాములు, జంగయ్య,రవీందర్‌రెడ్డి, అరుణ, జంగారెడ్డి తదితనేలే పాల్గొన్నారు.